# మొక్కల రాజశేఖర్ అభినందనీయుడు

- వరల్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు దక్కడం హర్షణీయం
- సమాజ హితానికి చేస్తున్న కృషి మున్ముందు రెట్టింపు చేయాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి దంపతులు
- మొక్కల రాజశేఖర్‌కు ఘన సత్కారం



**కొత్తగూడెం, మే27(కెరటం ప్రతినిధి)**

ప్రతిరోజు క్రమం తప్పకుండా 1427 రోజుల నుంచి మొక్కలు నాటుతున్న మొక్కల రాజశేఖర్ అభినందనీయుడని, సమాజహితానికి నిత్యం చేస్తున్న కృషి మున్ముందు రెట్టింపు చేయాలని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని, సమాజం కోసం చేస్తున్న నిర్విరామ శ్రమకు వరల్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు దక్కడం హర్షణీయమని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు.కృష్ణ దంపతులు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన మొక్కల రాజశేఖర్‌ను కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు.కృష్ణ దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,. ప్రతిరోజు క్రమం తప్పకుండా 1427 రోజుల నుంచి మొక్కలు నాటుతున్న మొక్కల రాజశేఖర్‌ను ఇటీవల "వరల్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు" వారు గుర్తించి, ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేయడం మన భద్రాద్రి జిల్లా వాసులు అందరు కూడా సంతోషించే విషయం అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఈ సందర్భంగా రాజశేఖర్‌ని సన్మానించి అభినందించారు, రాజశేఖర్ పిచ్చుక గూళ్ళని ధాన్యం గింజలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజశేఖర్ వినూత్నంగా 2016వ సంవత్సరం నుండి క్రితంలో ప్రముఖులకి బొకేల బదులు పచ్చని మొక్కలు ఇచ్చే వినూత్న సంప్రదాయాన్ని తీసుకొచ్చారు. అదేవిధంగా పిచ్చుకల సంరక్షణ కోసం గూళ్లు నిర్మించాలని వారు చేస్తున్న ప్రచారం వలన ఎందరో పిచ్చుక గూళ్ళ ని తమ ఇంటి ఆవరణలో పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, రామవరం టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండి కాజా, మైనార్టీ నాయకులు షేక్ షమీ, షరీఫ్, సుందర్ పాసి, రహీం, పెంటయ్య, కనకరాజు, సూరిబాబు, తదితరులు పాల్గొని,రాజశేఖర్ ని అభినందించి భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని కోరారు.



## ఓటు వేసిన రుక్మంగాధార్ దంపతులు

**కొత్తగూడెం, మే27(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలోని 35వ వార్డ్ కౌన్సిలర్ రుక్మంగాధార్ బండారి, రూప దంపతులు వరంగల్, నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేశారు. అనంతరం ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం వచ్చిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిశారు. ఈ సందర్భంగా వరంగల్, నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని పట్టభద్రులను అభ్యర్థించారు.



